క్లుప్తంగా

సాహస యాత్రికుడికి సన్మానం



మరికల్: ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశాలు, మంచు పర్వతాలను బైక్‌పై చుట్టేసి వచ్చిన సహస యాత్రికుడు మహేష్‌కు బుధవారం మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. 6 నెలల పాటు కొనసాగిన ఈ యాత్రలో భయకరమైన రోడ్డు ప్రయాణం, ప్రమాదకారమైన మంచు ప్రదేశాలను బైక్‌పై వెళ్లి చూసి రావడం గర్వంగా ఉందని ఆయన తెలిపాడు. మొదటి సారిగా మరికల్‌కు చెందిన యువకుడు ఇలాంటి యాత్ర చేపట్టడం తమ గ్రామానికి గర్వకారణమని యువక మండలి ప్రధాన కార్యదర్శి రఘు, రవి తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి



కోస్గి: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత తాపీ మేస్త్రీ శిక్షణ శిబిరాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మమత అన్నారు. బుధవారం మండలంలోని చెన్నారంలో శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అభ్యర్థులకు 15 రోజులపాటు వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తునట్లు తెలిపారు. అనంతరం సంస్థ ప్రతినిధులు శిక్షణ విధివిధానాలను సమగ్రంగా వివరించారు. ఇందులో న్యాక్ ప్రతినిధులు సత్యనారాయణ చారీ, ఇందిరా, నాయకుడు మల్లేష్ పాల్గొన్నారు.

మజ్జిగ వితరణ



నారాయణపేట రూరల్: పట్టణంలోని సెంటర్ చౌక్‌లో నిర్వహిస్తున్న చలివేంద్రంలో బుధవారం మజ్జిగ వితరణ చేపట్టారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1981-83 ఇంటర్ బ్యాచ్ విద్యార్థుల సౌజన్యంతో నడుస్తున్న చలివేంద్రాన్ని కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) సందర్శించారు. ఈ సందర్భంగా మజ్జిగను బాటసారులకు అందించి మాట్లాడారు. ఎంతో మంచి ఉద్దేశ్యంతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో రఘువీర్ యాదవ్, సాయిబాబా, మీల్గిరి కాంబ్లే, నారాయణ, దేవన్న, రాజు, ముజాహిద్‌సిద్దికి, సత్యనారాయణరెడ్డి, జగదీష్, సత్యనారాయణగౌడ్, సుజాత పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



నారాయణపేట రూరల్: పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని వైద్య సిబ్బంది తెలిపారు. సిటిజన్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మెడ్విన్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరంలో డాక్టర్ స్వరూప్‌రెడ్డి హాజరై 51 మందికి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన వారికి హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అదే విధంగా పలువురు జర్నలిస్టులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు వెంకట్రాములు, ఇతర సభ్యులు హాజరయ్యారు.

నత్తనడకన రహదారి పనులు

నర్వ: కొన్ని రోజులుగా మక్తల్ – గద్వాల రహదారి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. రహదారి పనులు చేపట్టినప్పటికి ఇప్పటి వరకు పూర్తి కావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. నిత్యం ఈ మార్గం గుండా మక్తల్, గద్వాలకు ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి పనులు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సత్యావార్ నుంచి మిట్టనందిమల్ల వరకు కంకర వేసి తారు వేయక పోవడంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. మరో పక్క మిట్టనందిమల్ల నుంచి ప్రియదర్శిని, జూరాల డ్యాం వరకు అడుగడుగున గోతులు పడ్డాయని వాహనదారులు ప్రయాణించేందుకు జంకుతున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజోళి: వైకుంఠ నారాయణ స్వామి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు చేశారు. అనంతరం ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠ, గరుడ వాహన సేవ నిర్వహించారు. అనంతరం రాత్రి హనుమంత వాహన సేవ భక్తి శ్రద్ధలతో కొనసాగింది.

దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

నారాయణపేట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు జిల్లాలో సాధించిన అభివృద్ధి పనులపై ప్రజలకు తెలియజేసేటట్లు శాఖలపరంగా సభలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. జూన్ 21న ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలం కొల్లంపల్లి దర్గాలో ఖవ్వాలి కార్యక్రమం జిల్లా కేంద్రంలోని చర్చిలో, గుడులలో ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ఫలితాలు సాధించిందన్నారు. మన ప్రగతిని నలు దిక్కులా ఘనంగా చాటుతూ పకడ్బందీగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు జ్యోతి, గోపాల్ నాయక్, క్రిష్ణమచారి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహిద్దామని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి 22వ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు, నాణ్యమైన విద్యుత్, సీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతి దేశానికే గర్వకారణమన్నారు. గ్రామీణాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో తెలంగాణ రాష్ట్రం అధిక సంఖ్యలో అవార్డులు వచ్చాయని గుర్తుచేశారు.

జూన్ 9న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..

మండలంలోని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ నెల 9న ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలను అదజేస్తామని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. మద్దూరు శివారులో ప్రభుత్వ భూమిని స్థానిక తహసీల్దార్ చింత రవితో కలిసి పరిశీలించారు. ఇందుకు సంబంధించిన సర్వే తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని తహసీల్దార్‌కు ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ విజయలక్ష్మి, కొత్తపల్లి తహసీల్దార్ లతారెడ్డి, ఏఓ ఉదయ్‌కాంత్, ఎఎంసీ చైర్మన్ వీరారెడ్డి, ఎంపీఓ ఉదయ్‌శంకర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములవ్వాలి..

మక్తల్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తునట్లు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐ సీతయ్య, ఎంపీడీఓ శ్రీధర్, కమిషనర్ మల్లికార్జున్, ఎంపీఓ పావని, ఎంపీడీఓ శ్రీనివాసులు, కాలప్ప, రమేష్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

దామరగిద్ద: తెలంగాణ ఆవిర్భవించి పదేళ్లు గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలను కలిసికట్టుగా విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ నర్సప్ప అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఉత్సవాల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం రోజున జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. అప్పటి నుంచి నిరంతరం వ్యవసాయ, ఉద్యాన, విద్యా, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐకేపీ, ఈజీఎస్ తదితర అన్ని శాఖలు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, ఎంపీఈఓ రమన్న, తహసీల్దార్ ప్రమీల, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోస్గి: రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని చాటేలా దశాబ్ది వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో కోస్గి, గుండుమాల్ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులతో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిర్దేశించిన షెడ్యూల్ మేరకు కార్యక్రమాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష, కమిషనర్ శశిధర్, ఎంపీడీఓ వెంకటయ్య, ఎంపీపీ మధుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



దామగిద్దలో మాట్లాడుతున్న అధికారులు

కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కోస్గి: ప్రస్తుతం కొనసాగుతున్న యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు కొనుగోలుదారుల నుంచి అటు బ్యాంకర్ల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల ఇబ్బందులు తొలగించాలని బుధవారం బీజేపీ నాయకులు కలెక్టర్ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. ధాన్యం విక్రయించిన డబ్బులు సకాలంలో రైతులకు అందడం లేదని, డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అయితే బ్యాంకర్లు పాత రుణాల కోసం ధాన్యం డబ్బులు తీసుకుంటున్నారని వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీజేపీ మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ డాక్టర్ బాల్‌నర్సయ్య, మద్దూర్ మండల అధ్యక్షుడు శంకర్, కోస్గి మండల నాయకులు జైపాల్, శ్రీనివాస్, రవి కుమార్, నాగులు తదితరులు ఉన్నారు.

మద్దూరు: యాసంగిలో వరి పంటను అమ్ముకున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయితే బ్యాంకర్లు రుణాల కింద తీసుకుంటున్నారని బీజేపీ నాయకులు బుధవారం కలెక్టర్ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారిని కలిసి రైతుల సమస్యలను విన్నవించారు. ధాన్యం అమ్మిన రైతులకు కొందరికి డబ్బులు జమ చేయలేదని పేర్కొన్నారు.

సామాజిక సేవకు సమయం కేటాయించాలి



ఎండీ నజీర్‌మియా శాలువాతో సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు

నారాయణపేట రూరల్: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఎండీ నజీర్‌మియా ఎంతో మంది ప్రయాణికుల మన్ననలు పొందారని డీఎం ఆంజనేయులు కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు డ్రైవర్‌గా విధులు నిర్వహించడంతో పాటు ఏడీసీగా డిపోలో పనిచేసి పదవి విరమణ పొందిన ఎండీ నజీర్‌మియాను శాలువా, పూలమాలతో సత్కరించి, మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేష జీవితం సామాజిక సేవకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎఫ్ రాజశేఖర్, సూపరింటెండెంట్ నరేందర్, ఏడీసీలు పీఎస్ఎన్ రెడ్డి, నారాయణ, తాత్కాలిక బస్టాండ్ కంట్రోలర్లు రాజేశ్వర్, శ్రీనివాసులు, చాంద్‌పాషా, కార్మికులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బంగారు భవిష్యత్



క్రీడా దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కావలి శ్రీహరి తన సొంత ఖర్చుతో రూ.21 వేలు విలువ చేసే క్రీడా దుస్తులను సమకూర్చారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై 80 మంది క్రీడాకారులకు దుస్తులను అందజేశారు. కార్యక్రకమంలో గోపాలం, శ్రీహరి, అమరేందర్‌రెడ్డి, అంబ్రేష్, కౌన్సిలర్ మొగులప్ప, శివంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సవారమ్మ దేవత ఉత్సవాలు

మల్దకల్: మండలంలోని తాటికుంటలో సవారమ్మ దేవర ఉత్సవాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బుధవారం సవారమ్మ ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సత్యారెడ్డి, విక్రంసింహారెడ్డిలు వేర్వేరుగా హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సినీ హీరో కృష్ణకు ఘన నివాళి



మరికల్: దివంగత సినీ హీరో కృష్ణ జయంతిని బుధవారం ఆయన అభిమానులు మరికల్‌లో ఘనంగా జరుపుకొన్నారు. కృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పడ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి, ఆయన సినీ జీవితంలో పేదలకు చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు బుచ్చప్ప, శేఖర్, గోపాల్, డాక్టర్ రాఘవేంద్రరెడ్డి, బస్వరాజ్, అరవింద్ పాల్గొన్నారు.

పొగాకు ఆరోగ్యానికి ప్రమాదం



మాగనూర్: పొగాకు ఆరోగ్యానికి ప్రమాదమని మండల వైద్యాధికారి రంజిత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పొగాకుతో ఊపిరితిత్తుల కాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఆయాసం, దగ్గు తద్వారా క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. బీడీ, సిగరెట్లు, గుట్కా, పాన్‌లు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ సాయిబాబా, సూపర్‌వైజర్లు, వెంకటేష్, శ్వేత, సుమిత్ర, వరలక్ష్మి, ఎల్‌టీ అజయ్, గోపాలకృష్ణ, ఆశ కార్యకర్తలు రేణుక, సరిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వాహనం పట్టివేత

మక్తల్: కర్ణాటక రాష్ట్రంలో తక్కువ ధరకు డీజిల్ కొనుగోలు చేసి తెలంగాణలో అధిక ధరలు విక్రయిస్తున్న నాగర్‌కర్నూల్‌కు చెందిన నరేందర్‌రెడ్డి, బాలుపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ పర్వతాలు వివరాల ప్రకారం మక్తల్ సమీపంలో ఉన్న ఈదేమ్మ దేవాలయం దగ్గర వాహనంలో డీజిల్ అధిక ధరలక అమ్ముతున్నారని సమాచారం అందడంతో పోలీసులు వాహనాన్ని తనిఖీ చేశారు. డీటీ గురురాజారావు ఫిర్యాదు మేరకు వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

గురుకుల పాఠశాలకు ఎంపిక

మక్తల్: మండలం సంగంబండ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన శ్రావణి ఊట్కూర్ బాలికల గురుకుల పాఠశాలకు ఎంపికై ందని బుధవారం హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని సర్పంచ్ రాజు, ఎంపీటీసీ సభ్యులు బాల్‌రాంరెడ్డి, తిమ్మప్ప, కౌన్సిలర్ ప్రసన్న రెడ్డి, ఉపాధ్యాయులు, అభినందించారు.

అంటరానితనం పాటిస్తే చర్యలు



మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

ఊట్కూరు: అంటరానితనం పాటించకుండా అన్ని కులాలు కలిసిమెలిసి జీవించాలని సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో పోలీసు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల కిందట గ్రామాల్లో కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం కుల వివక్ష, అసమానతనలు తగ్గాయన్నారు. గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేందర్‌రెడ్డి, ఏఈఓ స్వరూప, కార్యదర్శి సుమలత, మాజీ ఎంపీటీసీ గోవిందప్ప, పోలీసు సిబ్బంది రాజునర్సయ్య, బషీర్, నాయకులు దశరత్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలింపుపై రైతుల ఆందోళన



ఇసుక తవ్వకాలను అడ్డుకున్న రైతులు

ధన్వాడ: మండలంలోని కొండాపూర్ చెక్‌డ్యాం సొకెరేవు వాగు నుంచి ఇసుక తరలింపును బుధవారం రైతులు అడ్డుకున్నారు. మన ఊరు మన బడి పనుల కోసం మూడు రోజులుగా రోజుకు 20 ట్రిప్పుల చొప్పున 60 ట్రాక్టర్ల ఇసుక తరలింపునకు మండల రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చారు. పొలాల గుండా వెళ్లే చిన్న వాగులో పెద్ద మొత్తంలో ఇసుక తరలింపునకు అనుమతి ఇవ్వడం వల్ల పక్కనే ఉన్న పొలాలు వర్షాకాలంలో కోతకు గురయ్యే ప్రమాదం ఉందని, ఇసుక తవ్వకం కోసం పెద్ద పెద్ద గుంతలు చేస్తుండడంతో నడక దారిన వెళ్లే రైతులు ఆ గుంతల్లో పడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతి పేరుతో రోజుకూ 40 నుంచి 50 ట్రాక్టర్ల ఇసుకను ఇతర అవసరాలకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. అయితే పక్కనే ఉన్న కోయిల్‌సాగర్ వాగులో ఇసుక అనుమతి ఉంది. అక్కడి నుంచి ఇసుక తరలించే అవకాశం ఉన్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా పంట పొలాల పక్కన ఉన్న వాగులో నుంచి ఇవ్వడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు రైతులు తెలియజేయగా తమకు ఇష్టం ఉన్న చోట అనుమతి ఇస్తాము అడగటానికి మీరు ఎవరుకి అంటూ రెవెన్యూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

రాజ్యాంగ హక్కులపై అవగాహన



ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

మాగనూర్: మండలంలోని వర్కూర్ గ్రామ ప్రధాన కూడలిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ప్రతి నెల చివరి రోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామస్తులకు, యువకులకు, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలో ఎలాంటి మూఢనమ్మకాలు, కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమే అని ప్రభుత్వ ఆస్తులు అందరికి సమానంగా వర్తిస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలం, ఏఎస్ఐలు మన్నన్, హెడ్‌కానిస్టెబుల్ ఉమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా చెరువు మట్టి తరలింపు



పాథర్చేడ్ ఊర చెరువులో మట్టిని తరలిస్తున్న వాహనాలు

నర్వ: మండలంలోని పాథర్చేడ్ ఊర చెరువు నుంచి నల్ల మట్టిని కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని రోజుల నుంచి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువులో మట్టిని జేసీబీలతో తవ్వి వాహనాలలో నింపుతున్నారు. అక్కడి నుంచి గుట్టు చప్పుడు కాకుండా నాయకుల అండదండలతో బట్టీలకు తరలిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సారవంతమైన మట్టిని ఇటుక బట్టీలకు తరలించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇరిగేషన్ అధికారులు పరిశీలన చేసినా ఫలితం లేదు. వెంటనే మట్టి తరలింపును నిలిపి వేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రమాదభరితంగా మూల మలుపులు



చిన్నవాగు సమీపంలో ప్రమాదకర మూలమలుపు

మాగనూర్: గ్రామీణ రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చింది రహదారులను నిర్మిస్తున్నారు. కాని రోడ్లపై ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని మాగనూర్ – వర్కూర్ గ్రామాల మధ్య మాగనూర్ చిన్న వాగు సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. పంచాయతీ రాజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్లపై మూలమలుపులు ప్రమాదకరంగా మారినా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

రాష్ట్ర అభివృద్ధే ప్రధాన ఎజెండా

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

ధన్వాడ: బీఆర్ఎస్ ప్రభుత్వం నిత్యం ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తుందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మందిపల్లి గేట్ నుంచి మణిపూర్ తండా వరకు మెటల్ రోడ్డు (మట్టిరోడ్డు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.15 లక్షల నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి, తండాకు నూతన రోడ్లను ప్రభుత్వం నిర్మిస్తుందని, ప్రజలకు ఎల్లవేళలా రోడ్డు సౌకర్యంతో మండల కేంద్రాలు, పట్టణాలు చేరువై అభివృద్ధికి అవకాశం పెరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థికసాయం అందజేస్తున్నమని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధును తీసుకొచ్చి రైతన్నలకు దళితుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, సంపత్, గండిబల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్: కార్యకర్తలకు అండగా ఉంటానని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఈ నెల 21న లారీ ప్రమాదంలో మాగనూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కోల్పూర్ గోపాల్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం గ్రామానికి చేరుకొని గోపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. అన్ని విధాలా ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. సర్పంచ్ రాజు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, పూలరాములు, చంద్రశేఖర్, సుల్తాన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.